RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 50 | పేజీలు : 4 | శుక్రవారం 21 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## స్మార్ట్‌ఫోన్ తయారీలో దూసుకెళుతోన్న భారత్

- రెండేళ్లలో ప్రపంచంలో 20 శాతం వాటా!
- ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో భారత్ వాటా 18 శాతం
- మరో రెండేళ్లలో ఈ వాటా 20 శాతానికి చేరొచ్చని అంచనా
- చైనా ప్రస్తుతం 63 శాతం వాటాతో అగ్రస్థానం

## ఎన్‌హెచ్‌ఏఐ కీలక నిర్ణయం.. వారికి రూ.350కే నెలవారీ పాస్!

- దేశవ్యాప్తంగా 121 టోల్‌ప్లాజాలకు డిజిటల్ లోకల్ పాస్ సౌకర్యం
- టోల్‌ప్లాజాకు 20 కి.మీ. పరిధిలోని స్థానికులకు రూ.350కే నెలవారీ పాస్
- రాజమార్గయాత్ర మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వీలు
- ఫాస్టాగ్‌కు లింక్ అయ్యే ఈ పాస్ కోసం డిజిటల్‌గానే పత్రాల వెరిఫికేషన్






## యువతే టార్గెట్..

- రాహుల్ గాంధీ రాజకీయ వ్యూహంలో కొత్త మార్పు!
- జెన్-జీపై రాహుల్ గాంధీ ప్రత్యేక దృష్టి
- యువతుల సమస్యలపై నేరుగా చర్చ
- 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో క్షేత్రస్థాయిలోకి
- పోటీ పరీక్షలు, పేపర్ లీకులపై చర్చలు
- సోషల్ మీడియాలో ప్రశ్నలు, రీల్స్‌తో యువతకు చేరువ



## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

- ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగింది
- రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించాం
- ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటాం

**అమరావతి**

రాజధానిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులను ఈనెల 29 నుంచి ప్రారంభిస్తామని మంత్రి నారాయణ చెప్పారు. గుంటూరు జిల్లా తుళ్లూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి, శ్రీబాలకోటేశ్వర స్వామి ఆలయ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. - మిగతా3లో

# స్థానికసమరం వేళ పరీక్షల పరేషాన్లు!

- అసెంబ్లీ లోపలా బైటా ఎడాపెడా ఎలిగేషన్లు
- ఏపీలో మెగా డీఎస్సీ, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలపై టీడీపీ, వైసీపీ మధ్య రాజకీయ పోరు
- డీఎస్సీలో అక్రమాలు జరిగాయని వైసీపీ
- గత ప్రభుత్వ హయాంలో గ్రూప్-1లో అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వం
- అసెంబ్లీ వేదికగా ఇరుపక్షాలు పరస్పర విమర్శలు, సవాళ్లు



**అమరావతి**

కూటమి వర్సెస్ వైసీపీ. డీఎస్సీ వర్సెస్ ఏపీపీఎస్సీ.. ఈ తగాదా ఐపోయినట్టే ఐపోయి మళ్లీ మొదలౌతోంది. ఎప్పటికప్పుడు కొత్త డిమాండ్లు, కొత్త వార్నింగులతో రక్తి కట్టిస్తోంది. మితిమీరి, నెత్తిని మండించి, నషాళానికంటుతోంది.. ఏపీలో పరీక్షల రాజకీయం. రాజమౌళి సినిమాకు మించి నడుస్తోంది టిట్‌ఫర్ టాట్ ఫైటింగ్ ఇక్కడ. గ్రూప్1 దొంగలు ఎంతటివారైనా వదిలే ప్రసక్తే లేదని అసెంబ్లీలో సీఎం హెచ్చరిస్తే, మీ డీఎస్సీ నిర్వాకంపై సీబీఐ విచారణ కోసం ఢిల్లీ దాకా కొట్లాడతామని వీళ్లు కౌంటర్లతో కొడుతున్నారు. లేటెస్ట్ డెవలప్‌మెంట్ ఏంటంటే, ఎగ్జామినేషన్ బీపీలు ఏపీ గల్లీల్ని దాటి ఢిల్లీకి చేరడం. కేంద్రంలో పెద్దల బుర్రలకు పని చెప్పడం. 17వ తేదీ సోమవారం - మిగతా3లో



కడప ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో

## ఈడీ సోదాలు

- మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి ఏపీ, తెలంగాణలో ఈడీ సోదాలు
- హైదరాబాద్, కడప జిల్లా పులివెందులలో మొత్తం 6చోట్ల శుక్రవారం ఉదయం నుంచి ఈడీ సోదాలు
- వివేకా హత్య కేసులో రాజకీయ నేతల ప్రమేయం, మనీలాండరింగ్‌పై ఈడీ ఆరా

**హైదరాబాద్/అమరావతి**

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి ఏపీ, తెలంగాణలో ఈడీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, కడప జిల్లా పులివెందులలో మొత్తం 6చోట్ల శుక్రవారం ఉదయం నుంచి ఈడీ సోదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ కోకాపేటలో ఉన్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో హైదరాబాద్ ఈడీ జోనల్ అధికారుల బృందాలు సోదాలు చేస్తున్నాయి. పులివెందులలోని అవినాష్‌రెడ్డి నివాసానికి ఈడీ అధికారులు వెళ్లగా.. - మిగతా3లో



## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా డాక్టర్ శ్రీనివాసరావు నియామకం

- గతంలో తెలంగాణ హెల్త్ డైరెక్టర్ గా పని చేసిన గడల శ్రీనివాస్
- తనకు కీలక పదవిని అప్పగించిన పవన్ కల్యాణ్ కు ధన్యవాదాలు తెలిపిన శ్రీనివాస్
- పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని వెల్లడి

# 'తెలంగాణ రైజింగ్' ఆగదు

- చివరి నిమిషంలో రేవంత్ అమెరికా టూర్ రద్దు..
- అమెరికా సమావేశాలకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ఈ నెల 23న లండన్ నుంచి హైదరాబాద్ చేరుకోనున్న సీఎం
- వచ్చే నెలలో అమెరికా వెళ్లే యోచన
- అమెరికా భేటీలకు అధికారులను పంపే అవకాశం



**హైదారాబాద్**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన చివరి నిమిషంలో రద్దయింది. అమెరికాలో నిర్వహించాల్సిన 'తెలంగాణ రైజింగ్' సమావేశాలకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి ఇవ్వకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీంతో బ్రిటన్ పర్యటన ముగించుకొని సీఎం ఈ నెల 23న లండన్ నుంచి నేరుగా హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి లండన్, అమెరికాలో 'తెలంగాణ రైజింగ్' పేరుతో సమావేశాలు నిర్వహిం చేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా అమెరికా లోని బోస్టన్, న్యూయార్క్‌లో సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి కార్యాలయం షెడ్యూల్ కూడా - మిగతా3లో



## రాయదుర్గం భూముల వేలం.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

- రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలంపై జోక్యానికి సుప్రీంకోర్టు నిరాకరణ
- వేలాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- గచ్చిబౌలి భూములకు, ఈ భూములకు సంబంధం లేదన్న తెలంగాణ ప్రభుత్వం
- ఏవైనా అభ్యంతరాలుంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచన

# కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్!
- కొండా సురేఖపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగ్రహం
- 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీల భేటీ
- సుస్మిత వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ
- వ్యాఖ్యలను సురేఖ ఖండించకపోవడంపై అభ్యంతరం



**హైదారాబాద్**

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి కొండా సురేఖ వ్యవహారం రోజురోజుకూ ముదురుతోంది. ఈ అంశంపై ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేలు, ఐదుగురు ఎమ్మెల్సీలు సీఎల్పీ వేదికగా సమావేశమై చర్చించారు. అనంతరం కొండా సురేఖను రాష్ట్ర మంత్రివర్గం నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను టార్గెట్ చేస్తూ కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగినట్లు - మిగతా3లో

## నా టార్గెట్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కాదు

- కొండా సుస్మిత సంచలన వ్యాఖ్యలు
- సోనియా, రాహుల్, ప్రియాంకపై గౌరవం ఉందన్న సుస్మిత
- రేవంత్, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడుతోందని ఆరోపణ
- 'టికెట్ నిర్ణయించడానికి సీఎం ఎవరు?' అని ప్రశ్న
- స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమని ప్రకటన
- పరకాల నుంచి పోటీ చేయడం ఖాయమని వెల్లడి



శుక్రవారం 21 ఆగస్టు 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

# ఆరడుగుల ఆఖరి క్షణాల్లో...
# ఖాకీల సలాంలు..!!

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన.... జిల్లా ఎస్పీ సతీష్ కుమార్.





**రామగిరి ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.**

జిల్లాలోని రామగిరి పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ (1621 ) రాప్తాడు సమీపంలోనే కామినేపల్లి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. మృదుదేహానికి శుక్రవారం రాప్తాడులో ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. రాప్తాడు కు చెందిన మల్లికార్జున, 2009 సంవత్సరంలో పోలీస్ విభాగంలో చేరారు. గుడిబండ , రొల్ల , సికేపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం రామగిరి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం వారి కుటుంబానికి రూ,లక్ష రూపాయలను అందజేశారు. మృతి చెందిన మల్లికార్జున కుటుంబానికి జిల్లా ఎస్పీ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. ఈరోజు రాప్తాడు స్మశాన వాటికలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో సీఐలు, మహమ్మద్ అలీ, శ్రీధర్, వెంకటేష్ అర్ ఐ వలి, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య కుమార్, ఉమ్మడి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరి లక్ష్మీనారాయణ సిబ్బంది బ్యాచిమేట్లు ,బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# అవినాష్ ఇంట...
# అవిశ్రాంత సోదాలు!

- పులివెందుల నుంచి హైదరాబాద్ వరకు 10 చోట్ల సోదాలు.
- ఎంపీ అవినాష్ రెడ్డికి ఈడీ షాక్.
- 10 ప్రాంతాల్లో భాగంగా....ఇల్లు, కార్యాలయంలో విస్తృత తనిఖీలు.
- మరికొందరి నిందితుల ఇళ్లలో సోదాలు... కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారా..??







**పులివెందుల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.**

వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా అవినాశ్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాలపై దాడులకు దిగింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇవాళ (శుక్రవారం తెల్లవారుజాము నుంచి సోదాలు మొదలుపెట్టింది. ఆ మేరకు దాదాపు 10 చోట్ల ఈడీ అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. హైదరాబాద్, పులివెందులలోని అవినాశ్ రెడ్డి నివాసాలు సహా ఆయన కార్యాలయాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మనీలాండరింగ్, అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన కీలక డాక్యుమెంట్ల కోసం వెతికారు. అలాగే అవినాశ్ రెడ్డి ఆస్తుల వివరాలను సేకరించారు. మరోవైపు, ఎంపీ అవినాశ్ రెడ్డితో పాటు వివేకా హత్య కేసు నిందితుల ఇళ్లపైనా ఈడీ అధికారులు దాడులకు దిగారు. పులివెందులలోని దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి ఎర్ర గంగిరెడి సునీల్ యాదవ్ మరోవైపు, ఎంపీ అవినాశ్ రెడ్డితో పాటు వివేకా హత్య కేసు నిందితుల ఇళ్లపైనా ఈడీ అధికారులు దాడులకు దిగారు. పులివెందుల లోని దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి, సునీల్ యాదవ్ ఇళ్లలోనూ సోదాలు చేశారు. తొండూరు మండలం టి.తుమ్మలపల్లిలో ఎర్ర గంగిరెడ్డి నివాసంలో తనిఖీలు నిర్వహించారు.. అలాగే, పులివెందులలోని జగన్ సమీప బంధు సునీల్ రెడ్డి ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. ఈడీ అధికారులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ఈ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు పలు కీలక పత్రాలను వీడే అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# వెట్టి చాకిరిపై కన్ను...
# అంత్రరాష్ట్ర రాకెట్ పై కోరాడ..!!

.....వెట్టిచాకిరీపై శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం

.....తక్షణ ఆర్థిక సాయం, వైద్యం ఢ స్వగ్రామాలకు రవాణాలి

.....బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, వెట్టిచాకిరీ నిరోధక చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదులి

.....ఆర్డీఓలు మరియు టాస్క్ ఫోర్స్ బృందాల మెరుపు దాడులు

.....4 నెలల పసికందుల నుంచి వృద్ధుల వరకు రక్షణ.

.....వెట్టిచాకిరీ నిరోధక చట్టం - 1976’ కింద రిలీజ్ సర్టిఫికెట్లు మంజూరు, అక్రమ అప్పులు రద్దు.

.....కాంట్రాక్టర్ రమేష్,తారు రాథోడ్, ఏజెంట్ ప్రకాష్ రాథోడ్‌లపై....కొత్తచెర్వు,గోరంట్ల లో కేసులు నమోదు.

.....బాధితులకు వైద్యం, ఆహారం మరియు మహారాష్ట్రకు పంపేందుకు ప్రత్యేక రవాణా సౌకర్యం

.....సాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పుట్టపర్తి, ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.**

మహారాష్ట్రకు చెందిన గిరిజన (ఆ) పేద కార్మికులను అప్పుల నెపంతో శ్రీ సత్యసాయి జిల్లాకు అక్రమంగా రవాణా చేసి, బొగ్గు భట్టీల్లో బంధించి అమానుషంగా వెట్టిచాకిరీ చేయిస్తున్న అంతర్రాష్ట్ర రాకెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ధ్వంసం చేసింది. జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందాలు మెరుపు దాడులు నిర్వహించి, పసిపిల్లలతో సహా మొత్తం 40 మంది గిరిజన బాధితులను నరకం నుండి సురక్షితంగా రక్షించాయి.మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా, నిజాంపూర్ తాలూకా, ఆదివాసీవాడి (కోషింబాలే) గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అక్రమంగా తరలించారు. మహారాష్ట్రకు చెందిన శ్రీకాంత్ జాన్జు కోలి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందించారు. రెండు ఆర్‌డీఓ డివిజన్ల పరిధిలో ప్రత్యేక బలగాలు విడిపోయి ఏకకాలంలో నిర్వహించిన తనిఖీల వివరాలు,కొత్తచెరువు డివిజన్, పుట్టపర్తి ఆర్‌డీఓ పి. సువర్ణ నేతృత్వంలో కొత్తచెరువు మండలం, తలమర్ల గ్రామంలోని బొగ్గు తయారీ స్థావరంపై దాడి చేసి దార్శన్ జాధవ్ (30), మంజుల (23), కార్తికి (4 నెలలు), నికిత (8 ఏళ్ళు) అనే - మిగతా3లో

# కియా....కొత్త కార్ లాంచ్ కియా..!!

....కియా సోరెంటో నూతన కారు విడుదల... అనంతపురంలో ఉత్పత్తి ప్రారంభం






**పెనుగొండ ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.**

కియా ఇండియా అత్యంత అధునాతన కియా సోరెంటోలి మొదటి అధికారిక చిత్రాలను విడుదల చేసింది. భారతదేశం కోసం భారతదేశంలోనే తయారైన ఈ గంభీరమైన మరియు ప్రగతిశీల డిజైన్‌ను ప్రదర్శిస్తుంది.కియా ఇండియా అనంతపురం ప్లాంట్‌లో సోరెంటో ఉత్పత్తి ప్రారంభమై, తొలి స్థానిక యూనిట్ ప్రొడక్షన్ లైన్ నుంచి బయటకు వచ్చింది.భారతదేశం కోసం తో వస్తున్న కియా తొలి హైబ్రిడ్ సోరెంటో. ఇది కియా ప్రీమియం పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తుంది.సోరెంటో డీజిల్ పవర్‌ట్రెయిన్‌లోనూలి లభించనుంది, వినియోగదారులకు హైబ్రిడ్ లేదా డీజిల్ ఎంపికను అందిస్తుంది.లైవ్ జనరేటివ్ ూ×తో కియా ూ× అసిస్టెంట్ ఇందులో అందుబాటులో ఉంటుంది. భారతదేశంలో లాంచ్ అయ్యే సోరెంటోతో ఈ టెక్నాలజీ ప్రపంచవ్యాప్తంగా తొలిసారి పరిచయం కానుంది.సోరెంటో 04 సెప్టెంబర్ 2026న భారతదేశంలో లాంచ్ కానుంది. కియా ఇండియా డీలర్‌షిప్‌లు మరియు వెబ్‌సైట్ ద్వారా ప్రీ-బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. కియా ఇండియా, దేశంలోని ప్రముఖ మాస్-ప్రీమియం వాహన తయారీదారులలో ఒకటి, ఈరోజు తన ప్రీమియం ఫ్లాగ్‌షిప్ అయిన కియా సోరెంటో భారతదేశ లాంచ్‌కు ముందే దాని మొదటి అధికారిక చిత్రాలను విడుదల చేసింది. భారతదేశం కోసం కియా నుండి వస్తున్న మొదటి హైబ్రిడ్ గా సోరెంటో సరికొత్త రికార్డు సృష్టించనుంది. ఇది సరికొత్త ప్రీమియం త్రీ-రో (మూడు వరుసల సీట్లు) విభాగంలోకి బ్రాండ్ ప్రవేశాన్ని సూచిస్తుంది. గంభీరమైన రూపం, విలక్షణమైన డిజైన్ అంశాలు, అత్యాధునిక ఇంటీరియర్స్ మరియు ప్రీమియం అనుభవాన్ని కలగలుపుతూ, కియా తన గ్లోబల్ డిజైన్ ఫిలాసఫీని భారతీయ వినియోగదారుల ముందుకు తీసుకువస్తోంది. కియా ఇండియా తన ప్రీమియం పోర్ట్‌ఫోలియోను మరింత బలోపేతం చేస్తూ, కియా సోరెంటోతో తన ఉత్పత్తి శ్రేణిని విస్తరిస్తోంది. భారతదేశం కోసం భారతదేశంలోనే తయారైన ఈ ప్రీమియం మూడు వరుసల ాఖ౦, గంభీరమైన నిష్పత్తులు, ప్రత్యేకమైన బాహ్య డిజైన్ మరియు అధునాతన ఇంటీరియర్లతో కియా అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ డిజైన్ తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. భారత్‌లో విడుదలకు ముందు ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్న కియా సోరెంటో, కియా ఇండియా - మిగతా3లో

## మండల వ్యాప్తంగా ఘనంగా జరిగిన వరలక్ష్మి వ్రతం వేడుకలు




**రొద్దం ఆగష్టు 21(సీమవార్త సాయంకాలం)** మండల వ్యాప్తంగా వరలక్ష్మి వ్రతం వేడుకలును మహిళలు శుక్రవారం అంగరంగ వైభోవంగా జరుపుకొన్నారు.అమ్మ వారికి ఎంతో ముచ్చట గా నగలు, రక రకాల పూలుతో అలంకరించి , వ్రతాన్ని జరుపుకొన్నారు.పిండి వంటలు,చేసి నైవేద్యం పెట్టి అమ్మ వారికి సమర్పించారు. పూజకు రక రకాల పండ్లు, డబ్బులు, నగలు తో అలంకరించారు. అమ్మ వారికి పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సమర్పించారు. ఈ నేపథ్యం లో దుకాణాల దగ్గర, పూల దగ్గర, ఫ్యాన్సీ షాపుల దగ్గర వరలక్ష్మి వ్రతానికి కావలిసిన వస్తువులు కొనుగోలు చేయడానికి మహిళలు పోటీపడ్డారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామములో పెద్ద పండుగ ల వాతావరణము నెలకొంది..

## చిలకం మధు కు... ఛాన్స్ ఇవ్వడం అభినందనీయం.

**అభినందించిన జనసేన జిల్లా నేత చిలమత్తూరి వెంకటేష్.**



**గోరంట్ల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం కూటమి స్థానిక సంస్థల ఎన్నికల విధి విధానాల రూపకల్పన కమిటీలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మవరం ఇంచార్జి చిలకం మధుసూదన్ రెడ్డి ని నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అయన మరిన్ని ఉన్నత పదవులు ఆశించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## ఎన్‌హెచ్ఏఐ కీలక నిర్ణయం.. వారికి రూ.350కే నెలవారీ పాస్!

జాతీయ రహదారులపై ప్రయాణించే స్థానిక వాహనదారులకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఒక శుభవార్త అందించింది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 121 టోల్‌ప్లాజాల వద్ద డిజిటల్ లోకల్ పాస్ సౌకర్యాన్ని విస్తరించింది. ఈ పథకం కింద, టోల్‌ప్లాజాకు 20 కిలోమీటర్ల పరిధిలో నివసించే అర్హులైన స్థానికులు కేవలం రూ.350 చెల్లించి నెలవారీ పాస్‌ను పొందవచ్చు. ఈ పాస్‌తో ఆ నిర్దిష్ట టోల్‌ప్లాజా వద్ద నెల రోజుల పాటు ఎన్నిసార్లైనా ప్రయాణించే వెసులుబాటు కలుగుతుంది. ఈ డిజిటల్ పాస్ విధానం పూర్తిగా ఆన్‌లైన్‌మయం కావడంతో స్థానికులకు ప్రక్రియ మరింత సులభతరం కానుంది. వాణిజ్యేతర వాహనాలు కలిగిన అర్హులైన వినియోగదారులు 'రాజమార్గయాత్ర' మొబైల్ యాప్ ద్వారా ఈ పాస్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారుడి నివాస చిరునామా, వాహన వివరాలు, ఫాస్టాగ్ వంటివి డిజీలాకర్, వాహన్ (వాూనాూచీ) పోర్టల్స్ ద్వారా డిజిటల్‌గానే ధ్రువీకరించుకుంటారు. దీంతో గతంలోలాగా పత్రాలను తీసుకుని టోల్‌ప్లాజా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం చాలా వరకు తప్పుతుంది. ఈ పాస్ నేరుగా వాహనం ఫాస్టాగ్‌కు అనుసంధానం చేయబడుతుంది.
భవిష్యత్తులో బ్యారియర్-రహిత (మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో) టోలింగ్ వ్యవస్థను అమలు చేసే దిశగా ఎన్‌హెచ్ఏఐ తీసుకుంటున్న చర్యల్లో ఈ డిజిటల్ పాస్ ఒక కీలక ముందడుగు. కొత్త ఆటోమేటెడ్ వ్యవస్థలో సరైన లోకల్ పాస్ లేని స్థానిక వాహనదారులకు టోల్ చెల్లించనందుకు ఈ-నోటీసులు జారీ అయ్యే ప్రమాదం ఉంది. ఈ సమస్యను నివారించేందుకే ఈ డిజిటల్ పాస్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నారు. దేశంలో మొట్టమొదటి డిజిటల్ లోకల్ పాస్‌ను గత నెలలో ఢిల్లీలోని ముండ్కా-బక్కర్‌వాలా టోల్‌ప్లాజా వద్ద ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో ఉన్న 121 టోల్‌ప్లాజాల పూర్తి జాబితా 'రాజమార్గయాత్ర' యాప్‌లో అందుబాటులో ఉంది. టోల్‌ప్లాజాకు 20 కి.మీ. పరిధి అవతల నివసించే వారు లేదా ఈ జాబితాలో లేని ప్లాజాల వద్ద పాత పద్ధతిలోనే నేరుగా టోల్‌ప్లాజా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, ఈ రూ.350 లోకల్ పాస్ అనేది ఎన్‌హెచ్ఏఐ అందించే రూ.3,075 (2026-27 సంవత్సరానికి) వార్షిక పాస్‌కు పూర్తిగా భిన్నమైనదని అధికారులు స్పష్టం చేశారు.

## యువతే టార్గెట్..

పెద్ద సభలు.. భారీ ప్రసంగాలు.. రాజకీయ నినాదాలు. ఇలాంటి సంప్రదాయ ప్రచారానికి భిన్నంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు యువతతో నేరుగా మాట్లాడుతున్నారు. ముఖ్యంగా జనరేషన్-జెడ్ (జెన్-జీ), యువతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారితో ముఖాముఖి చర్చిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగానూ అదే తరహా సంభాషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

**విద్యార్థుల సమస్యల నుంచి..**

యువతను చేరుకునే ఈ ప్రయత్నం 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంతో మరింత ఊపందుకుంది. పోటీ పరీక్షల ఒత్తిడి, పేపర్ లీకులు, విద్యా వ్యవస్థలో జాప్యం వంటి సమస్యలపై ఇందులో చర్చలు జరిగాయి. కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్ వంటి కేంద్రాల్లో మొదలైన ఈ కార్యక్రమం క్రమంగా విస్తరించింది.

**యువతులపై ప్రత్యేక దృష్టి**

ఇటీవల పూణెలో జరిగిన కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ యువతుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. కెరీర్‌లో ఎదురయ్యే అడ్డంకులు, భద్రత, ఉద్యోగ ప్రదేశాల్లో పరిస్థితులు, కుటుంబం, సమాజం విధించే ఆంక్షలపై వారితో మాట్లాడారు. సమాజం తమను ఎలా చూస్తోంది? భయాన్ని ఎలా ఉపయోగిస్తున్నారు? ఎలాంటి హింసను ఎదుర్కొంటున్నారు? అది ఎక్కడ జరుగుతోంది? వంటి అంశాలపై యువతులు తమ అనుభవాలను పంచుకోవాలని రాహుల్ కోరారు.

**వ్యక్తిగత అనుభవాలే చర్చకు బాట**

మహిళా సహచరులు పంచుకున్న వ్యక్తిగత అనుభవాలను కూడా రాహుల్ గాంధీ చర్చకు తీసుకొచ్చారు. శ్రద్ధ పేరుతో నియంత్రణ, చిన్న వయసులో పెళ్లి, పితృస్వామ్య భావజాలం, నైతిక పోలిసింగ్, భద్రత, వైద్య సదుపాయాల కొరత, వ్యక్తిగత నిర్ణయాలపై ఆంక్షల వంటి అంశాలు చర్చకు వచ్చాయి.

**సోషల్ మీడియాలో కొత్త పంథా**

డిజిటల్ వేదికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశ్నలు-సమాధానాలు, రీల్స్ వంటి సులభమైన ఫార్మాట్లతో యువతను చేరుకుంటున్నారు. గిగ్ ఎకానమీలో ఉద్యోగ భద్రత, మానసిక ఆరోగ్యం వంటి ఆధునిక సమస్యలపై మాట్లాడుతున్నారు.

## కడప ఎంపీ అవినాష్‌రెడ్డి నివాసంలో ఈడీ సోదాలు

-మొదటిపేజీ తరువాయి

తాళం వేసి ఉండటంతో బయటే కొద్ది సేపు వేచి ఉన్నారు. కాసేపటికి అవినాష్‌రెడ్డి చిన్నాన్న మనోహర్‌రెడ్డిని పిలిపించిన అధికారులు.. తాళం తెరిపించి సోదాలు జరుపుతున్నారు. వివేకా హత్య కేసు నిందితులు సునీల్ యాదవ్, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి, ఎర్ర గంగిరెడ్డి ఇళ్లలోనూ సోదాలు చేపట్టారు. సీబీఐ కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. వివేకా హత్య కేసులో రాజకీయ నేతల ప్రమేయం, మనీలాండరింగ్‌పై ఈడీ ఆరా తీస్తోంది. హత్యకు ముందు నగదు లావాదేవీల వ్యవహారం బయటకు రావడంతో ఈడీ రంగంలోకి దిగింది. సీబీఐ దర్యాప్తు సమయంలో బయటకొచ్చిన అంశాలపై మరింత లోతుగా విచారణ చేస్తోంది. నిందితులకు ఇచ్చిన రూ.4 కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి, ఎలా వచ్చాయన్న అంశంపైనే ఈడీ ప్రధానం దృష్టి సారించింది.

## ఈ నెల 29 నుంచి సీడ్ యాక్సెస్ రహదారి మూడో దశ పనులు

-మొదటిపేజీ తరువాయి

నారాయణ మాట్లాడుతూ... ఈ ఆలయం నుంచి రైతులు ప్రారంభించిన పాదయాత్ర విజయవంతంగా జరిగిందని చెప్పారు. రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రస్తుతం ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వే లైన్ నిర్మాణంపై దృష్టి సారించామని.. ఆ తర్వాత విమానాశ్రయం నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని మంత్రి చెప్పారు. ఇకపై ప్రతినెలా ఒక్కో టవర్ నిర్మాణం పూర్తి చేస్తామని వెల్లడించారు. రైతుల ప్లాట్ల అభివృద్ధి కోసం ఈనెల 27న టెండర్లు ఓపెన్ చేస్తున్నామని, ఆ తర్వాత వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

## స్థానికసమరం వేళ పరీక్షల పరేషాన్లు!

-మొదటిపేజీ తరువాయి

వేదిక అసెంబ్లీ... డీఎస్సీలో జరిగాయంటున్న అక్రమాలపై నిజనిర్ధారణ. అంతా సక్రమం, పారదర్శకం.. అంటూ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్. చర్చించడానికి ఎక్కడైనా రెడీ అని లోకేష్ ఛాలెంజ్. టార్గెట్ పేరు వైసీపీ చీఫ్ జగన్. 19వ తేదీ బుధవారం వేదిక అసెంబ్లీ.. ఈసారి బెత్తమెత్తుకుని, వాతలు పెడుతున్నది సీఎం చంద్రబాబు... సబ్జెక్ట్ ఏంటంటే- గతంలో జరిగిన గ్రూప్-1లో అక్రమాలపై సిట్ రిపోర్ట్. ఏటూజెడ్ చదివి వినిపించి అందరి లెక్కలూ తేలుస్తానని వార్నింగ్ ఇవ్వడం. ఇక్కడ టార్గెట్ పేరు జగన్ జమానా. 20వ తేదీ గురువారం వేదిక తాడేపల్లి వైసీపీ సెంట్రలాఫీసు.. మీడియాతో జగన్ లాంగెస్ట్ ఇన్నింగ్స్. తాము పెట్టిన ఏపీపీఎస్సీ పరీక్షపై శ్వేతపత్రం విడుదల. లోకేష్ పెట్టిన మెగా డీఎస్సీ దగా డీఎస్సీగా మారిందని సీరియస్...

## స్మార్ట్‌ఫోన్ తయారీలో దూసుకెళుతోన్న భారత్..

ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో భారత్ వాటా మరింత పెరగనుంది. మరో ఏడాది లేదా రెండేళ్లలో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో భారత్ వాటా 20 శాతానికి చేరే అవకాశం ఉందని 'వన్ వరల్డ్ ఔట్‌లుక్' నివేదిక తెలిపింది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ సరఫరా వ్యవస్థలో చైనాకు ప్రత్యామ్నాయ తయారీ కేంద్రంగా భారత్ వేగంగా ఎదుగుతున్నట్లు నివేదిక పేర్కొంది. చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు కంపెనీలు ఇతర దేశాల్లో తయారీని విస్తరిస్తున్నాయి. ఈ వ్యూహాన్ని 'చైనా ప్లస్ వన్'గా వ్యవహరిస్తున్నారు. కొవిడ్ సమయంలో సరఫరా వ్యవస్థల్లో తలెత్తిన అంతరాయాలు ఈ మార్పునకు ప్రధాన కారణంగా నిలిచాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, సుంకాలు, కీలక సాంకేతికతలపై ఆంక్షలు కూడా కంపెనీలను తయారీ కేంద్రాలను విస్తరించేలా చేశాయి. 2025 నాటికి చైనా, భారత్, వియత్నాం కలిసి ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తిలో 90 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయని నివేదిక తెలిపింది. ఇందులో చైనా 63 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. భారత్ వాటా 18 శాతానికి చేరింది. భారత్ వాటా వచ్చే ఒకటి, రెండేళ్లలో 20 శాతానికి పెరగొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నట్లు నివేదిక పేర్కొంది. దీంతో ప్రపంచ స్మార్ట్‌ఫోన్ తయారీలో ప్రతి ఐదు ఫోన్లలో ఒకటి భారత్‌లో తయారయ్యే అవకాశం ఉంది.

## జనసేన తెలంగాణ అధికార ప్రతినిధిగా డాక్టర్ శ్రీనివాసరావు నియామకం

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్య శాఖ మాజీ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకత్వం అధికారిక ప్రకటన చేసింది. ఈ నియామకంపై శ్రీనివాసరావు స్పందిస్తూ... తనపై ప్రత్యేక నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఎంతో వినమ్రతతో, నిబద్ధతతో స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ప్రజా సమస్యలపై జనసేన వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజాసేవే తన ప్రథమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు, బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, క్షేత్రస్థాయి ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి.. పార్టీకి-ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలుస్తానని చెప్పారు. ఈ నియామకానికి సహకరించిన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి, సీనియర్ నాయకత్వానికి, తనకు అండగా నిలుస్తున్న జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాయదుర్గం భూముల వేలం.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

తెలంగాణలోని రాయదుర్గం పాన్ మక్తా భూముల వేలం ప్రక్రియలో జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) రాయదుర్గం పాన్ మక్తాలోని సుమారు 11 ఎకరాల భూమిని వేలం వేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఎకరాకు కనీస ధరను రూ.175 కోట్లుగా నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జువ్వాడి ప్రణయ సింహారావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది నీరజ్ కిషన్ కౌల్ వాదనలు వినిపిస్తూ, గతంలో కంచ గచ్చిబౌలిలోని భూముల వేలాన్ని సుప్రీంకోర్టు నిలిపివేసిందని, ప్రస్తుతం ప్రభుత్వం అవే రక్షిత భూములను వేలం వేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తెలంగాణ ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. పిటిషనర్ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన వాదించారు. ప్రస్తుతం వేలానికి ఉంచిన రాయదుర్గం భూములకు, గతంలో స్టే ఇచ్చిన కంచ గచ్చిబౌలి భూములకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ రెండు ప్రాంతాల మధ్య దాదాపు 5 కిలోమీటర్ల దూరం ఉందన్న విషయాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో రాయదుర్గం భూముల వేలం ప్రక్రియకు మార్గం సుగమమైంది.

## నా టార్గెట్ రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ కాదు

మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కుమార్తె వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ సురేఖ పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. ఈ తరుణంలో కొండా సుస్మిత మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేవలం సీఎం రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని ఆ వ్యాఖ్యలు చేశానని స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి పరకాల వచ్చి రేవూరి ప్రకాశ్ రెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇస్తున్నట్లు ప్రకటించారు. నేను రేవంత్ రెడ్డిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేశాను. పార్టీని కాదు. నాకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మీనాక్షి నటరాజన్‌పై చాలా గౌరవం ఉంది. కానీ, రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబం అవినీతికి పాల్పడుతోంది. అందుకే వారిని టార్గెట్ చేసుకున్నాను. పైగా ఎమ్మెల్యే టికెట్ ఎవరికివ్వాలో నిర్ణయించడానికి ఆయన ఎవరు? సీడబ్ల్యూసీ సమావేశాల వంటి వ్యవస్థ ఉంది కదా. ఆ ప్రకారంగానే అభ్యర్థులను ప్రకటిస్తారు. నేను అదే ప్రశ్నించాను. నేను స్వతంత్రగా పోటీ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను"

## వెట్టి చాకిరిపై కన్ను... అంతరాష్ట్ర రాకెట్ పై కొరడా..!!



-మొదటిపేజీ తరువాయి




బాధితులను కాపాడారు.పెనుకొండ ఆర్‌డీఓ టి. ఆనంద కుమార్ సారథ్యంలో గోరంట్ల మండలం చింతలపల్లి, ముతరాయని తండా (వానవోలు పంచాయతీ) మరియు పులేరు రోడ్డు వద్ద దాడులు నిర్వహించి 36 మందిని రక్షించారు. బాధితుల్లో 4 నెలల పసిపాప నుంచి 63 ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారు.భట్టీల్లో నరకయాతన అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన ప్రధాన కాంట్రాక్టర్ రమేష్ తారు రాథోడ్, ఆష్టి తాలూకాకు చెందిన ఏజెంట్/మధ్యవర్తి ప్రకాష్ దేవిచంద్ రాథోడ్‌లు అప్పుల పేరుతో ఈ పేద కుటుంబాలను మోసగించారు.
తాగునీరు, విద్యుత్, శౌచాలయాలు లేని అపరిశుభ్ర తాత్కాలిక గుడారాల్లో వీరిని బంధించారు.నల్లటి దట్టమైన పొగ, తీవ్రమైన వేడి ఉండే బొగ్గు భట్టీల్లో రాత్రింబవళ్ళు కనీస విశ్రాంతి లేకుండా పని చేయిస్తూ, పైసా కూలీ ఇవ్వకుండా బాండెడ్ లేబర్‌గా మార్చేశారు."మా అజ్ఞానాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మా బతుకులను చీకటి కొట్టులోకి నెట్టారు. కలెక్టర్ గారు, అధికారులు రాకపోయి ఉంటే మేం ఇక్కడే ప్రాణాలు వదిలేవాళ్ళం" అని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు.
వెట్టిచాకిరీ నిరోధక చట్టం – 1976 కింద బాధితులందరికీ ఆర్‌డీఓలు అధికారికంగా 'రిలీజ్ సర్టిఫికెట్లు' పంపిణీ చేశారు. కాంట్రాక్టర్లు వీరిపై మోపిన అక్రమ రుణాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణమే భోజనం, రక్షణ కల్పించి, మెడికల్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు. కలెక్టరేట్ వద్ద వారికి అవసరమైన ఆర్థిక సాయం, ప్రయాణ ఖర్చులు అందించి, ప్రత్యేక వాహనాల్లో మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా నిజాంపూర్ తాలూకాకు సురక్షితంగా పంపించారు.
జిల్లా కలెక్టర్ హెచ్చరిక...
"మానవ హక్కులను కాలరాస్తూ, అమాయక గిరిజన కార్మికులను అక్రమ రవాణా చేసి వెట్టిచాకిరీకి గురిచేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు. ఇటువంటి అక్రమ వ్యాపారాలు, శ్రమదోపిడీలపై జిల్లావ్యాప్తంగా నిరంతరం తనిఖీలు కొనసాగుతాయి" అని అధికారులు స్పష్టం చేశారు.

# కియా....

# కొత్త కార్ లాంచ్ కియా..!!

### ....కియా సోరెంటో నూతన కారు విడుదల...

### అనంతపురంలో ఉత్పత్తి ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి



అనంతపురం ప్లాంట్‌లో ఉత్పత్తిని ప్రారంభించింది. భారత్‌లో తయారైన తొలి సోరెంటో వాహనం ఉత్పత్తి లైన్ నుంచి బయటకు వచ్చింది. భారతదేశంలోనే తయారు చేసి, భారతీయ వినియోగదారుల కోసం రూపొందించిన సోరెంటో, కియాకు ఒక కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ, ఈ ప్రీమియం ని భారతీయ వినియోగ దారులకు మరింత చేరువ చేస్తోంది.కియా సోరెంటో భారతదేశంలో కియా ఇండియా చేపట్టిన మల్టీ-పవర్‌ట్రెయిన్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది భారత్‌లో కియా అందిస్తున్న తొలి హైబ్రిడ్ అలాగే ఆల్-వీల్ డ్రైవ్ తో వస్తుంది. వినియోగదారుల డ్రైవింగ్ మరియు యాజమాన్య అవసరాలకు అనుగుణంగా, సోరెంటో హైబ్రిడ్ మరియు డీజిల్ పవర్‌ట్రెయిన్ ఎంపికల్లో అందుబాటులో ఉంటుంది. ప్రీమియం మరియు అధునాతన సాంకేతికతకు మరింత ప్రాధాన్యతనిస్తూ, కియా సోరెంటోలో సామర్థ్యాలతో కూడిన కియా అసిస్టెంట్ అందుబాటులో ఉంటుంది. భారతదేశంలో విడుదల కానున్న సోరెంటో, ఈ సాంకేతికతను పరిచయం చేసే ప్రపంచంలోనే తొలి సోరెంటోగా నిలవనుంది. అలాగే, కియా గ్లోబల్ ఉత్పత్తి శ్రేణిలో ను తొలిసారిగా పరిచయం చేయడంతో పాటు, భారత ఆటోమొబైల్ పరిశ్రమలో కూడా ఈ సాంకేతికతను తొలిసారిగా అందుబాటులోకి తీసుకురానుంది. సంప్రదాయ వాయిస్ అసిస్టెంట్లకు భిన్నంగా, సహజమైన సంభాషణను, రియల్-టైమ్ మరియు నిరంతరం నవీకరించబడే సమాచారాన్ని అందిస్తుంది. తద్వారా ప్రతి ప్రయాణాన్ని మరింత స్మార్ట్‌గా, సమాచారంతో కూడినదిగా, వ్యక్తిగతీకరించినదిగా మారుస్తుంది. కియా సోరెంటో ఆవిష్కరణ మరియు ఉత్పత్తి ప్రారంభం సందర్భంగా కియా ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సి ఈ ఓ శ్రీ గ్వాంగ్గు లీ మాట్లాడుతూ "సోరెంటో భారత్‌లోకి రావడం మా ప్రీమియం ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో ఒక కీలక ఘట్టం. అనంతపురం ప్లాంట్‌లో స్థానికంగా ఉత్పత్తి చేసిన తొలి సోరెంటో వాహనం ఉత్పత్తి లైన్ నుంచి బయటకు రావడంతో, ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన ఈ ఫ్లాగ్‌షిప్ ని భారతీయ వినియోగదారులకు మరింత చేరువ చేస్తున్నాం. భారత్ కోసం కియా అందిస్తున్న తొలి హైబ్రిడ్ ఎస్ యు వి గా, శక్తివంతమైన డీజిల్ పవర్‌ట్రెయిన్‌తో పాటు సోరెంటో వినియోగదారులకు విభిన్న ఎంపికను అందిస్తుంది. భారత్‌లో తొలిసారిగా పరిచయం చేస్తున్న లైవ్ జనరేటివ్ ఏ ఐ సాంకేతికత కియా మరియు భారత ఆటోమొబైల్ పరిశ్రమకు మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఇవి రాబోయే అద్భుతాలకు కేవలం ఒక చిన్న పరిచయం మాత్రమే" అని అన్నారు.కియా ఇండియా డీలర్‌షిప్‌లు మరియు కియా ఇండియా అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రీ-బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభమయ్యాయి.కియా సోరెంటో 04 సెప్టెంబర్ 2026న భారతదేశంలో అధికారికంగా ఆవిష్కరించబడనుంది.

## ట్యాంకు రిపేరు చేశారు...
## ప్రజలకు నీటి సరఫరా ప్రారంభించారు.



**గోరంట్ల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ వద్ద గతంలో గ్రామ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన నీటి సరఫరా ట్యాంక్ మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారడంతో టీడీపీ నాయకులు నరేంద్ర ఆధ్వర్యంలో ప్రజలు సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యుల దృష్టికి తీసుకు వచ్చారు,దీంతో గ్రామ పంచాయతీ కార్యదర్శి గురుస్వామి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలిపారు,గ్రామ పంచాయతీ అధికారులు మరమ్మతులు చేయించారు, శుక్రవారం సిక్స్ మ్యాన్ కమిటీ సభ్యులు నాగే నాయక్, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, నిమ్మల శ్రీధర్, బూత్ కన్వీనర్ దాదు, మల్లేష్,ఆది నారాయణ తదితరులు వెళ్లి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్డెర ఆణిముత్యం రమా దేవి.
### నూతన ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి ని సన్మానించిన గోరంట్ల మండల వండర్లు



**గోరంట్ల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** అనంతపురం జిల్లాలో వడ్డెర్లకు ప్రాధాన్యతనిస్తూ నూతన ఎమ్మెల్సీగా వడ్డెర దలవాయి రమాదేవి కి అవకాశం ఇవ్వడం అభినందనీయమని జిల్లా వడ్డెర సంఘం నేతలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కూటమిప్రభుత్వానికి ధన్యవాదాలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి వడ్డర్లకు న్యాయం జరిగిందని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కి ఇచ్చిన మాట నిలబెట్టు కున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మక్క కి ప్రత్యేక ధన్యవాదాలు ఎమ్మెల్సీ కల్పించిన కూటమి ప్రభుత్వానికి ఎప్పటికీ వడ్డర్లో రుణపడి ఉంటామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనమన్న గౌనివారిపల్లి సింగిల్ విండో అధ్యక్షుడు రవి మోహన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర్నాథ్ సోమందేపల్లి టౌన్ కన్వీనర్ సూరి వెంకటగిరి పాలెం శ్రీనివాసులు బూదిలి శేషు. శీ రగం వాండ్ల పల్లి రామాంజి ఓడిసి మండలం పీట్ల సుధాకర్ ఆమడగూరు మండలం వడ్డెర సంఘం అధ్యక్షుడు దొనకొండ రమణప్ప తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప ఇతర నాయకులు కలిసి ఎమ్మెల్సీ ద లవాయి రమాదేవి ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## తోటాల రహంతుల్లా కు...
## చరణ్ రెడ్డి ఘన నివాళులు.



**గోరంట్ల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు తోటాల హరీఫ్ ఖాన్ తండ్రి తోటాల రహమతుల్లా నిన్న ఆకస్మికంగా గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి ఉషశ్రీ చరణ్ భర్త శ్రీ చరణ్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి రహమతుల్లా పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర ఆదేశాలతో
## తాగునీటి సమస్య పరిష్కారం



**ఓబులదేవరచెరువు (ఆగస్టు22)సీమవార్త సాయంకాలం:** ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాలతో శేషయ్య గారి పల్లి తండా లో తాగునీటి కొరత తీరింది. స్థానికులు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు దీంతో ఆమె స్పందించి బోరుబావి ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.వెంటనే వారు కొత్త బోరు వేయించి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేశారు. ఇందుకు మహిళలు, ప్రజలు పల్లె సింధూర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పురంలో అభివృద్ధి పనులను పరివేక్షించిన... బిజెపి నేత.





**హిందూపురం ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం మున్సిపాలిటి మోడల్ కాలని కి ఆనుకొని ఉన్న ఎన్జీవో కాలని నందు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చొరవతో మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనులను బిజెపి రాష్ట్ర నాయకులు రమేష్ రెడ్డి దగ్గర ఉండి పర్యవేక్షించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధి కొరకు మన ప్రియతమ నాయకుడు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ప్రత్యేకంగా హిందూపురంలో రాష్ట్రంలో మాడల్ గా తీర్చిదిద్దాలని 92 కోట్ల నిధులు మంజూరు చేయించారు ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కి హిందూపురం ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## పూల పల్లకిలో భక్తాదులకు దర్శనమిచ్చిన
## శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి.



**ధర్మవరం ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళ చౌడేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు శుక్రవారం రోజున, వరలక్ష్మి వ్రతం రోజున ప్రత్యేకంగా భక్తాదులకు దర్శనమిచ్చారు అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.. ఈ సందర్భంగా నూతన పల్లకిలో అమ్మవారికి పట్టు వస్త్రాలను, వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పల్లకి దర్శనము నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

## ఇంటింటికి సంక్షేమం... ఊరూరా అభివృద్ధి.

.....రెండేళ్ల నమ్మకం... ప్రతి ఇంటి అభివృద్ధికి అంకితం!"

..... పాలసముద్రంలో ఇంటింటి ప్రచారంలో తెలుగు తమ్ముళ్లు.

.... పాల్గొన్న సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర.





**గోరంట్ల ఆగస్టు 21 సీమ వార్త సాయంత్రం.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ,డ రాష్ట్ర మంత్రి వర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే "ఇంటి–ఇంటికీ తెలుగుదేశం" కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు, గోరంట్ల మండలం పాలసముద్రం గ్రామ పంచాయతీ కాటేపల్లి లో నిర్వహించారు గ్రామస్తులతో అందుతున్న పథకాలు అభివృద్ధి వివరించి గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు కొన్నిసమస్యలు గ్రామస్తులు నాయకుల దృష్టికి తెలియచేశారు నాయకులు మంత్రి కి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.బూత్ నెంబర్ 196 లో కుటుంబాలను సందర్శిస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించి, మై టిడిపి ఆప్ ద్వారా వివరాలను నమోదుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాలసముద్రం సహకార బ్యాంక్ అధ్యక్షులు చంద్ర, మనోహర్, కె.జయచంద్ర రెడ్డి,రాజు, పెద్దపయ్య,గంగాధరప్ప, వెంకటేశ్,వెంకటరమణ, బూత్ కన్వీనర్ అంజి,కాటేపల్లి అంజి,మల్లి,నారాయణ, అంజద్ గ్రామస్తులు పాల్గొన్నారు

## రత్నగిరి శ్రీకొల్లాపురీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో





**మడకశిర ఆగస్టు 21 సీమ వార్త సాయంకాలం** నియోజకవర్గ పరిధిలోని, రొళ్ళ మండలంలోని సుప్రసిద్ధ పురాతన చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక మహాక్షేత్రమైన రత్నగిరిలో వెలసిన శ్రీకొల్లాపురీ మహాలక్ష్మీ అమ్మవారిని మడకశిర రెవెన్యూ డివిజనల్ అధికారి నాగప్రసన్నలక్ష్మి శుక్రవారం దర్శించుకున్నారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి చీర, వడి బియ్యం సమర్పించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ధర్మకర్తలు, సంస్థానం రాజ వంశీకులు, ఆలయ ధర్మకర్తలు రాజా రంగప్పరాజు ఆర్డీవో నాగ ప్రసన్న లక్ష్మిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. తర్వాత రత్నగిరి కోటలోని శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్డీవో కి తీర్థప్రసాదాలు అందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో మడకశిర తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీనరసింహ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పీకర్‌తో కలిసి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు





మడకశిర ఆగస్టు 21 సీమ వార్త సాయంకాలం ఆంధ్ర ప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తో కలిసి గుంటూరు జిల్లాలోని వివిధ పాఠశాలలను రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గుంటూరు జిల్లా పతిబండ్ల సీతారామయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పుస్తకాల్లో చదవడం కాదు ప్రత్యక్షంగా అనుభవించడం వంటిది అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాలను గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం, గుంటూరుకు చెందిన పతిబండ్ల సీతారామయ్య హైస్కూల్ విద్యార్థులతో కలిసి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందన్నారు. .విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా చట్టాలు ఎలా రూపొందుతాయి, ప్రజా సమస్యలు ఎలా చర్చకు వస్తాయి, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులు ఎలా పనిచేస్తారు, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా నడుస్తుంది అనే విషయాలను స్వయంగా తెలుసుకునే అవకాశం పొందడం జరిగిందన్నారు. ఇది కేవలం ఒక శాసనసభ సందర్శన కాదు భవిష్యత్ పౌరుల్లో ప్రజాస్వామ్య స్పృహ, రాజ్యాంగ విలువలు, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించే ఒక దూరదృష్టితో కూడిన విద్యా అనుభవం. నేటి విద్యార్థులే రేపటి ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, డాక్టర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపురమ్మ
## అమ్మవారికి ప్రత్యేక
## పూజలు, అలంకరణ



**రొద్దం ఆగస్టు 21(సీమవార్త)** మండలం లోని నల్లూరు గ్రామ దేవత కొల్లాపురమ్మ అమ్మవారికి వరలక్ష్మి వ్రతము పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మ వారు ప్రత్యేక అలంకరణ తో కొలువై తీరగా అమ్మవారి దర్శనం కోసం బక్తాదులు పెద్దఎత్తున తరిలి వచ్చారు. మహిళలు తమ తమ ఇంటిలో వరలక్ష్మి వ్రతము ముగించుకొని అమ్మవారి దర్శనానికి తరిలి వచ్చారు. అందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు తరువాత బక్తాదులు వడిబియ్యమును సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన బక్తాధులకు మహామంగళ హారితి మరియు తీర్థ ప్రసాధాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో బక్తాధులు, పెద్ద ఎత్తున గ్రామస్థులు పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881